జెఎన్‌టియు ఇంజినీరింగ్ విభాగాలకు

ఎన్‌బిఎ గుర్తింపు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలోని కెమికల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాలకు మూడు సంవత్సరాల పాటు నేషనల్ బోర్డ్ అఫ్ అక్రిడేషన్(ఎంబిఎ) గుర్తింపు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సుజాత తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు, కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది సహాయంతో 2025 సంవత్సరం వరకు సివిల్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాలకు ఎన్‌బిఎ గుర్తింపు సాధించగలిగామని తెలిపారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల నేషనల్ బోర్డ్ అఫ్ అక్రిడేషన్ గుర్తింపు పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, భోధన, భోధనేతర సిబ్బందికి ఉపకులపతి జి.రంగజనార్ధన, రెక్టార్ ఆచార్య యం.విజయకుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్‌లు అభినందనలు తెలిపారు.

పనిచేస్తున్న వారిని ఎలా తొలగిస్తారు..?

◆ కొత్తవారి కోసం పాతవారికి అన్యాయం ◆ ఎస్ఎస్ఎలో ఉద్యోగాల కౌన్సిలింగ్‌ను అడ్డుకున్న సిఐటియు ◆ ఉద్రిక్తతల నడుమ కౌన్సిలింగ్‌ను నిలిపేసిన అధికారులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొత్త నియామకాల పేరుతో ప్రస్తుతం పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ, టీచర్‌లను ఎలా తొలగిస్తారని, ఇది అన్యాయమైన చర్యని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో నూతనంగా కాంట్రాక్ట్ పద్ధతిన 250 పోస్టుల భర్తీ కోసం ఎంపికైన అభ్యర్థులకు బుధవారం నాడు అనంతపురం ఎస్ఎస్ఎ కార్యాలయం వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇది వరకే ఆ పోస్టుల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా సిబ్బంది పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిన ఆ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎంపిక జాబితాలో వారి పేర్లు లేకపోవడంతో తమకు అన్యాయం చేస్తున్నారంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎ కార్యాలయం ఆవరణంలో బుధవారం మధ్యాహ్నం నుంచి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి వెంకటనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డిలు హాజరై కౌన్సిలింగ్‌ను అడ్డుకున్నారు.

ఎస్ఎస్ఎ కార్యాలయంలో అధికారుల ముందు ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగులు

ప్రస్తుతం పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను కొనసాగించాల్సిందే అంటూ ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, దానిని అమలు చేయకపోగా ఉన్న పోస్టులను తొలగించడం అన్యాయంగా ఉందన్నారు. కెజిబివిల్లో పని చేయడానికి గెస్ట్ ఫ్యాకల్టీలను 8 ఏళ్ల క్రితం నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేశారని తెలిపారు. 8 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని రెన్యువల్ చేయకుండా వాళ్లని తొలగించి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1280 పోస్టులు, జిల్లాలో 280 పోస్టులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. ఉన్న వారినే తొలగించే కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కొత్త నోటిఫికేషన్ వల్ల జిల్లాలో పని చేస్తున్న 250 మంది కుటుంబాలు రోడ్డున పడుతాయని తెలిపారు. ఇప్పటి వరకు పని చేస్తున్న వారిని కొనసాగించాలన్నారు. వారిని కొనసాగించి మిగిలి ఉన్న ఖాళీ పోస్టును కొత్త వారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరిత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళన తీవ్రం కావడంతో అధికారులు కౌన్సెలింగ్‌ను నిలిపివేశారు. రాత్రి పొద్దుపోయే వరకు గెస్ట్ ఫ్యాకల్టీలు ఎస్ఎస్ఎ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఒకటవ పట్టణ ఎస్ఐ తిప్పయ్య నాయక్, పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఫోన్ ద్వారా డిఇఒ సాయిరాంతో మాట్లాడారు. వీరి డిమాండ్ న్యాయమైనదే అని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామి ఇచ్చారు. ఆ విషయాన్ని ఎస్ఐ ఆందోళన కారులకు తెలియజేశారు. అయితే కౌన్సెలింగ్ నిలిపివేయాలని, తమ సమస్య పరిష్కరించిన తరువాతనే మిగతా ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు అధికారులు అంగీకరించి బుధవారం నాడు కౌన్సిలింగ్‌ను నిలిపేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, రజిత, గెస్ట్ ఫ్యాకల్టీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యోగసనాలు వేస్తున్న కలెక్టర్

యోగాను చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పొంది ఒత్తిడి దూరం అవుతుందని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం నాడు అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను క్రమం తప్పకుండా చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా యోగ క్లాసులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత కాలంలో యువత ఏ పని చేయాలన్నా ఒత్తిడి, నిరాశ ఉందని చెబుతున్నారని, ఒత్తిడి, నిరాశకు ఒకే ఒక మందు యోగ అన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలంతో పరుగులు పెడుతున్న ప్రస్తుత సమయంలో శరీర అలసటను తగ్గించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సూర్యోదయం సమయంలో నిద్ర లేచి యోగా చేసే అలవాటును చేయాలన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు యోగను అలవర్చుకోవాలని సూచించారు. యోగ చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఏఎస్పీ హనుమంతు, ఏఆర్డీఎస్పీ శ్రీనివాస్, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారులు డా॥ఎన్.తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పూల ఆదిశేఖర్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-అనంతపురం

పూల ఆదిశేఖర్‌రెడ్డి

శ్రీ కష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గణాంక శాస్త్రంలో పరిశోధన చేసిన పూల ఆదిశేఖర్ రెడ్డికి ఎస్కెయు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈయన గణాంక శాస్త్ర విభాగంలో విశ్రాంత ఆచార్యులు పాలగిరి మహమ్మద్ అక్తర్ పర్యవేక్షణలో "ఆప్టిమైజేషన్ ఆఫ్ సిఎఎస్పీ కుసుమ్ స్కీమ్స్ బేస్డ్ ఆన్ నాథరాజ హగిగి మరియు జనరలైజ్డ్ వియాబుల్ జాంపిడ్జ్ డిస్ట్రిబ్యూషన్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. పరిశోధన గ్రంథంలో ఆయన వస్తు తయారీ రంగ సంస్థల్లో ఉత్పాదక, నాణ్యత నియంత్రణ విభాగాల్లో వస్తువు నాణ్యత స్థాయి అంగీకరించడంపై వివరించారు. ఎలక్ట్రిక్ బల్బు, గాజుగ్లాసు మొదలైన వస్తువుల నాణ్యతలను తెలియజేసారు. ఈ మేరకు ఆయనకు డాక్టరేట్ లభించింది.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజా శక్తి యాడికి

మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో ఆరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. యాడికి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వై.రాకేష్, ఎస్.విక్రమ్‌రెడ్డిలు మొదటి స్థానం సాధించారు. వీరు ఈనెల 26న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ద్వితీయ బహుమతి రాయలచెరువు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, పి.శరణ్య, కె.హేమంత్ కుమార్, తతీయ బహుమతి నిట్టూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎస్.సునీత బాయ్, ఎం.ప్రవల్లికలు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ-2 ధనలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, కెనరా బ్యాంక్ ఆఫీసర్ మురళీకష్ణ, ఇన్విజిలేటర్ విశ్వనాథరెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

సర్వేయర్ల రూటే సప"రేటు"

ఆత్మకూరు సచివాలయం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రజలకు అత్యంత వేగంగా సేవలందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థలో గ్రామ సర్వేయర్లు ఒక భాగం. అయితే వీరు ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ విధుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శ లు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. మండలంలో 11 సచివాలయాల్లో గ్రామ సర్వేయర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల మండల కేంద్రమైన ఆత్మకూరు సచివాలయం-2లో ఓ గ్రామ సచివాలయ సర్వేయర్ హైవే సమీపంలో 25 సెంట్లు స్థలం సర్వే చేయడానికి రూ. 5 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మండల రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు, గ్రామస్థాయి అధికారులకు తెలియకుండా, వారి అనుమతి లేకుండా పొలం సర్వే స్కెచ్‌ల కోసం వేలాది రూపాయలు అక్రమంగా దండుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. తహశీల్దార్ రెగ్యులర్‌గా విధులకు హాజరు కాకపోవడం గ్రామ సర్వేయర్లు అంతా తామే అనే రీతిలో అడ్డూ, అదుపూ లేకుండా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల రైతులు మండిపడుతున్నారు. దీనికి తోడు మండలంలోని పలు గ్రామాలకు రెవెన్యూ కార్యదర్శులు లేకపోవడంతో పట్టాదారు పాసు పుస్తకాలు, చేర్పులు, మార్పుల కోసం వేలాది రూపాయల వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించండి

ఎస్పీ కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బెలుగుప్ప

విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది, గ్రామ మహిళా పోలీసులు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ఐ రామకష్ణయ్యకు సూచించారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో మట్కా, పేకాట, నాటుసారా నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. సరిహద్దు ప్రాంతాలపై పోలీసు నిఘాను మరింత పెంచుతామన్నారు. మహిళా పోలీసులు గ్రామాల్లో సందర్శించి గహహింస, లైంగిక వేధింపులు చేసే వారిపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ శేఖర్, ఎస్ఐ రామకష్ణయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు : ఎడిఎ

మాట్లాడుతున్న ఎడిఎ లక్ష్మానాయక్

రాయదుర్గం రూరల్: ఖరీఫ్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనా లు, ఎరువులను విక్రయించాలని ఎడిఎ లక్ష్మానాయక్ డీలర్లకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం రాయదుర్గం, గుమ్మగట్ట, హీరేహాళ్ మండలాల్లోని ఫర్టిలైజర్ షాపు ల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ దుకాణాల్లో కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు సంబంధించి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాల న్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు, ఈపాస్ మిషన్లు అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. ఎరువులు, విత్తనా లు, పురుగుమందులకు సంబంధించి సోర్స్, ప్రిన్సిపల్, తదితర సర్టిఫికెట్స్ ఉండాలని లేనిచో వాటిని విక్రయించరాదని, అలా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రాయదుర్గం ఎఒ మహేంద్ర మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

రాయదుర్గంలో వరుస చోరీలు

ప్రజాశక్తి-రాయదుర్గం

గత కొద్దిరోజులుగా రాయదుర్గంలో జరుగుతున్న వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈక్రమంలోనే మంగళవారం రాత్రి పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉపాధ్యా యుడు నారాయణస్వామి ఇంట్లో మరోమారు చోరీ జరిగింది. నారాయణస్వామి, జ్యోతి దంపతులు కుమార్తెను పాఠశాలలో చేర్పించేందుకు ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లారు. ఈ విషయం పసిగట్టిన దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉంచిన నగదు, బంగారు, వెండి, వస్తువులు, సెల్‌ఫోన్, కెమెరా, ఇతర సామగ్రి దోచుకెళ్లారు. తిరుపతి నుంచి వచ్చిన వారు ఇంట్లో చోరి జరిగినట్లు తెలుసుకుని లబోదిబోమన్నారు. గత సెప్టెంబర్‌లో తమ ఇంట్లో దొంగలు చొరబడి రూ. 25వేలు ఎత్తుకెళ్లినట్లు వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. పట్టణంలోని జెఆర్ఎస్ కాలనీ, పార్వతీనగర్, శాంతినగర్, తదితర ప్రాంతాల్లో తరచూ రాత్రివేళ చోరీలు జరుగు తున్నాయి. పోలీసులు గస్తీ తిరుగు తున్నా చోరీలు ఆగడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. వరుస చోరీల విషయాన్ని సిఐ లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లగా గతంలో పట్టణంలో 8 రాత్రి గస్తీ బీట్లు ఉండేవని, ఇప్పుడు 30కి పెంచా మని, రాత్రివేళ రెండు దఫాలుగా గస్తీకి వెళ్తున్నారని, దొంగల ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఊళ్లకు వెళ్లినప్పుడు ఇంటికి తాళం వేయకుండా తెలిసిన బంధు మిత్రులను ఇంట్లో ఉంచి వెళ్లాలని సూచించారు. తప్పనిసరిగా ఇంటికి తాళం వేయాల్సి వస్తే సంబంధిత సచివాలయ పోలీసుకు సమాచారం ఇస్తే అలాంటి చోట ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేస్తామన్నారు.

2022 పంటల బీమా ప్రకటించాలి

కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి

నెరమెట్ల సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమాను వెంటనే ప్రకటించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని నెరమెట్ల సచివాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ లక్షలాది రూపాయలు పెట్టి పంటలు సాగు చేస్తే కనీసం పెట్టుబడి రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. అధికార పార్టీ నాయకులు తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడమే కానీ ఆచరణలో విఫలమయ్యారన్నారు. పెండింగ్‌లో ఉన్న పంటల బీమాలను వెంటనే విడుదల చేసి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, మందులను అందుబాటులో ఉంచాలని, పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. చీనీ, మామిడి, నిమ్మ, మార్కెట్లలో అమ్మకాల్లో జరుగుతు న్న అవినీతి అక్రమాలను అరికట్టాలన్నారు. రాయలసీమ అభివృద్ధిని అడ్డుకొనేలా నిర్మించతలపెట్టిన అప్పర్ భద్ర నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో పరుశురాం, విష్ణువర్ధన్, వన్నూరుస్వామి, కౌలు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జి-20 ఈవెంట్‌లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత ప్రయత్నాలను ప్రోత్సహించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) "ఆర్థిక అక్షరాస్యతపై పాఠశాల పిల్లలకు ఆల్-ఇండియా క్విజ్" పోటీలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం నాడు అనంతపురం నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ డి.సత్యరాజు వీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక విద్యా విషయాలకు సంబంధించిన విషయాలు, అభివద్ధి, బ్యాంకులు, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకటస్వామి, ఎంఇఒ-2 సంతోషి రాణి, ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి, ఇన్విజిలేటర్, పాఠశాల పీడీ నగేష్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న లీడ్‌బ్యాంకు సిబ్బంది

మోడీ, జగన్ రైతు ద్రోహులు

సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సిఎం జగన్ ఇద్దరూ రైతులకు ద్రోహం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ మండిపడ్డారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి పదివేల క్యూసెక్కులకు పెంచాలని, సమాంతర కాలువ నిర్మించాలని, కర్ణాటకలో అప్పర్ భద్రా, నవలీ ప్రాజెక్టులను ఆపాలని, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలనే డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతుగర్జన సభను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామకృష్ణతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్, న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయ రంగానికి నిధులు ఖర్చు చేయకపోవడమే కాకుండా రాష్ట్రంలో ఒక్క పిల్ల కాలువ సైతం తవ్విన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం 10 వేల క్యూసెక్కులకు పెంచాలన్నారు. ఇటీవల అకాల వర్షాలతో పంటలు పూర్తిగా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడగలుపుకుని రైతులకు చేస్తున్న అన్యాయంపై సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న పోలవరం నిర్వాసితులను సమీకరించి అక్కడే భారీసభకు శ్రీకారం చుట్టామన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ హెచ్ఎల్‌సికి తుంగభద్ర నుంచి వస్తున్న నీరు మాత్రమే ఏకైక సాగు నీటి వనరు అన్నారు. తుంగభద్ర ద్వారా హెచ్ఎల్‌సి నుంచి 32 టిఎంసీల నీరు అందేలా చట్టబద్ధత ఉన్నా ఇప్పటి వరకు పూర్తి సామర్థ్యం నీరు వినియోగించలేదన్నారు. ఎగువన ఉన్న కర్ణాటక ప్రభుత్వం కాలువల ద్వారా మోటార్ పెట్టి నీటిని తరలించడం, కాలువలకు గండ్లు పడేలా చేయడం వంటి విధానాలను కర్ణాటక ప్రభుత్వాలు అనుసరించాయని తెలిపారు. మొన్నటి వరకు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కర్టాటకలో తుంగభద్ర పైన తుంగభద్ర నదులపైన నీరు తుంగభద్రలోకి రానివ్వకుండా కేవలం 5 జిల్లాల 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 300 గ్రామాలకు తాగునీరు అందించాలనే పేరుతో అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారని తెలిపారు. గడిచిన ఎన్నికల్లో లబ్ధి పొందడానికి రాయలసీమకు తీరని ద్రోహం చేసిందన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు నీరు రావాలంటే తుంగభద్ర నుంచే రావాల్సి ఉందన్నారు. అప్పర్ భద్ర ద్వారా చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. అప్పర్ భద్రా ప్రాజెక్టును ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతు గర్జన ధర్నాలో ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

PUBLIC NOTICE

It is hereby informed that one G.Govindarajulu, S/o Thippeswamy and Smt.G.Laxmi, W/o Govindarajulu of Anantapuramu, applied housing loan on the security of schedule property with REPCO HOME FINANCE LIMITED. In this Regd. will, dt.17-09-1985, Doc.No.100 of BK-3/85, is one of the link documents for the schedule property. The said REPCO HOME FINANCE LTD. is going to sanction housing loan on the security of the schedule property. If any body has got any kind of objections/ mortgages over the schedule property they can inform the same within 7 (seven) days from the date of this public notice, otherwise the loan will be sanctioned treating that there are not objections to sanction loan on the security of the schedule property.

SCHEDULE PROPERTY

(Schedule given as per Regd. Sale Deeds, dt.11.10.2021, Doc.No.12205/2021 & dt.11.10.2021, Doc.No.11701/2021)

Property situated in RD & SRD of Ananthapuramu within the Ananthapuramu Corporation Limits.

Item No.I:(Under Regd.Sale Deed, dt.11.10.2021, Doc.No.12205/2021)

Ward	Block.No.	T.S.No.	D.No.	Asst.No.
Old-8			332-A	2627
New-21			332-A	2627
Pre-28	16	1960-7	401,402	28320
At pre-28			28-578	1001013512

Bounded by: East: House of G.Govindarajulu (Item No.II property), **South:**House of Silar Sab at present House of Maabasha, **North:**House of Basheer at present Rajiya, **West:**Land of G.Ramaiah.

In between measuring: East-West:33 feet or 10.05 mts, North-South:16 feet or 4.88 mts.

Total Extent of 58.66 Sq.Yards

Item No.II (Under Regd.Sale Deed, dt.01.10.2021, Doc.No.11701/2021)

Ward	Block.No.	T.S.No.	D.No.	Asst.No.
Old-8			332-A	2627
New-21			332-A	2627
Pre-28	16	1960-7	400	28320
At pre-28			28-577	1001013495

Bounded by: East: House of Maabasha, **South:**3 feet road & house of D.Silar Sab, **North:**House of N.Allabakash at present Rajiya Bee, **West:**House of Smt.G.Lakshmi (Item No.I Property)

In between measuring: East-West:20 feet or 6.10 mts, **North-South:**16 feet or 4.88 mts.

Total: Extent of 35.555 Sq.yards

(By Order of the Court)

V.KRISHNA SHARMA

ADVOCATE, ANANTHAPURAMU, CELL: 9440467922.

వారంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-గుంతకల్లు

పట్టణంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో ఫిల్టర్ బెడ్లను త్వరితగతిన సరి చేసి వారం రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని, అంతవరకూ ప్రజలు సహకరించాలని మున్సి పల్ కమిషనర్ వి.మల్లికార్జున కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో ఐదేళ్లుగా ఫిల్టర్ బెడ్లను మార్చకపోవడం, అధిక ఉష్ణోగ్రత కారణంగా నీరు పచ్చ రంగులో వస్తోందన్నారు. ఒక ఫిల్టర్ బెడ్ను మరమ్మతులు చేయడం వల్ల ప్రస్తుతం 5 రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నామన్నారు. పైపులైన్ వ్యవస్థ కూడా కొంత అస్తవ్యస్తంగా ఉండడంతో నీటి సరఫరాలో అంతరాయం కలిగిందన్నారు. కొళాయిల్లో వస్తున్న నీటిని ప్రజలు కాచి వడబోసి తాగాలన్నారు. సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. అమృత్ పథకం-1, 2 వివిధ పనులు చేసేలా కాంట్రాక్టర్ను ఆదేశించామన్నారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని పెరిగే జనాభాకు అనుగుణంగా తాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తాగునీటి సమస్యను వారంలోపు పూర్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈశ్వరయ్య, డిఇ హేమచంద్ర, ఎఇ శ్రీధర్ ఉన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయండి : సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు

పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో ప్రస్తుతం వారం రోజులకు ఓ సారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, అవి కూడా రంగు నీరు వస్తున్నాయని దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. నీరు సరఫరా కాని వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మారుతిప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, కమిటీ సభ్యులు తిమ్మప్ప, చంద్రశేఖర్, ఓబులేసు, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పశుబీమాతో ప్రయోజనాలు

పశుబీమాపై అవగాహన కల్పిస్తున్న డిడి వెంకటేశ్వర్లు

బొమ్మనహాల్ : మండల పరిధిలోని పాడిరైతులు పశుబీమా చేయించాలని డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. బొమ్మనహాల్లో బుధవారం పశువుల బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ పశుబీమా చేయించడం ద్వారా ఏదైనా ప్రమాదంలో గొర్రెలు, మేకలు, ఆవులు మృతిచెందితే వాటికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పశువులకు మూడేళ్లకు ఓసారి ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. రూ. 200 ఇన్సూరెన్స్ చేస్తే రూ. 15 వేలు, రూ. 400 చెల్లిస్తే రూ. 30 వేలు అందుతుందన్నారు. గొర్రెలకు ఏటా రూ. 40 చెల్లిస్తే రూ. 6వేలు బీమా అందుతుందన్నారు. పశువు గానీ, మేక గానీ, గొర్రె గానీ చనిపోయిన వెంటనే రైతులు పశువుల డాక్టర్ను సంప్రదించి శవపరీక్ష నిర్వహించి ధ్రువీకరణ పత్రం పొంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎడి నాంచారయ్య, కణేకల్లు, బొమ్మనహాల్ పశు వైద్యాధికారులు మృదులత, వెంకట్ రెడ్డి, సచివాలయం పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించాలి

రాయదుర్గం రూరల్ : అర్హులై ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి వరప్రసాద్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవ సాయం, ఉపాధి, ఆర్అండ్బి, విద్య, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా మండల స్థాయి అధికారులు, విలేజ్ సెక్రటరీలు ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంటూ షెడ్యూల్ మేరకు పని చేయాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ మారుతి, ఆర్అండ్బి డిఇ రవిశంకర్రెడ్డి, ఎఒ మహేంద్ర, ఎపిఒ నీరజ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నార్పల : స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కేశవర్ధన్రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భోజనం ఎలా ఉంది, మెనూ ప్రకారం పెడుతున్నా రా, నీటి సౌకర్యం ఉందా, ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎం నవీదతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందివ్వాలని ఆదేశించారు. భోజనాన్ని ఉపాధ్యాయులు తిని చూసి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఆయనతో పాటు ఎంపిడిఒ దివాకర్, బండ్లపల్లి ఎంపిటిసి శంకర్యాదవ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయురాళ్లు హేమలత, అర్చన, తదితరులు ఉన్నారు.

సచివాలయం తనిఖీ

పుట్లూరు : మండల పరిధిలోని అరకటివేముల సచివాలయాన్ని బుధవారం డివిజినల్ డెవలప్ మెంట్ అధికారిణి సి.ఓబులమ్మ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె స్థానిక ఆర్బికె, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అండన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వారి శాఖలు అమలు చేసే పథకాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ యోగానంద రెడ్డి, తహశీల్దార్ మోహన్కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జెఇ రామలింగారెడ్డి, వైద్యాధికారి శ్రీవాణి, ఎంఇఒ శ్రీదేవి, వెటర్నరీ వైద్యాధికారి నాగసువర్ణ, హౌసింగ్ ఎఇ లోకేష్, కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, ఎఒ కాత్యాయని, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం బస్సులు నడపాలి:ఎస్ఎఫ్ఐ

గుంతకల్లు : విద్యార్థుల కోసం మండల పరిధిలోని గ్రామాల నుంచి విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. దీంతో బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయం తెలిసిన వెంటనే రెండవ పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని బలవంతంగా ధర్నాను భగ్నం చేసి ఆందోళన చేస్తున్న నాయకులను స్టేషన్కు తరలించారు. అనంతరం సిఐ గణేష్ ఆర్టీసీ డిపో మేనేజర్ను పిలిపించి విద్యార్థి సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి హామీ ఇప్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.రమేష్, పట్టణ కార్యదర్శి వెంకీ, నాయకులు భీమేష్, జగదీష్, మహబూబ్బాషా, రాజేష్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమావేశం

గార్లదిన్నె: ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శాంతి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రజలకు అందేలా చూడాలన్నారు. అలాగే జగనన్న ఇళ్ల నిర్మాణాలు, రెండో విడతలో జరుగుతున్న నాడు -నేడు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒ తేజోష్ణ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శాంతి

హైవేలో అండర్ పాస్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

రాయదుర్గం: పట్టణంలో బుధవారం సాయంత్రం పోలీసులు విస్తతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. పట్టణ పొలిమేరలో అనంతపురం జాతీయ రహదారి, బిటి ప్రాజెక్టు రోడ్డు, బళ్ళారి రోడ్డు, కణేకల్లు రోడ్డు వద్ద పట్టణంలోకి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ రాయదుర్గం కర్నాటక సరిహద్దు లో ఉండటం, అక్కడి నుంచి మద్యం, నాటుసారా అక్రమంగా రవాణా చేసే అవకాశాలు అధికంగా ఉండటంతో వాహనాల తనిఖీ చేసినట్టు తెలిపారు. ద్విచక్ర వాహనంలో ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనం నడపరాదని ప్రయాణికుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణంలో ఇటీవల చోరీలు ఎక్కువైన విషయాన్ని విలేకరులు ప్రస్తావించగా దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు దళాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు అధికారులు, సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించి పట్టణంలో చోరీలను అరికట్టేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. తనిఖీల్లో కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు, రాయదుర్గం సిఐ లక్ష్మణ్, రూరల్ సిఐ యుగంధర్, ఐదు స్టేషన్లో పరిధిలోనిఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

'కొత్తపల్లి నరేంద్రబాబు' అవార్డుకి కవి శ్రీనివాస్ గౌడ్ ఎంపిక

అనంతపురం : ప్రతిష్టాత్మక కొత్తపల్లి నరేంద్రబాబు సాహిత్య పురస్కారం-2022కి కవి పి.శ్రీనివాస్గౌడ్ రచించిన 'చిన్ని చిన్ని సంగతులు' సంపుటి ఎంపికైనట్లు అవార్డు నిర్వాహకులు కొత్తపల్లి సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన పి.శ్రీనివాస్గౌడ్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపాధ్యాయులుగా పని చేసి, ప్రస్తుతం హైదరాబాద్లో నిర్మాణ రంగంలో ఉన్నారన్నారు. కవిత్వం, కథ, విమర్శ, అనువాదాలలో కృషి చేస్తున్నారన్నారు. కవి సమ్మేళనం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ కవి కొత్తపల్లి నరేంద్రబాబు స్మారకార్థం ఆరేళ్లుగా ఈ అవార్డు ప్రదానం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఈ అవార్డుకు 50 పుస్తకాలు పోటీకి వచ్చాయన్నారు. త్వరలో అనంతపురంలో అవార్డు ప్రదానోత్సవ సభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

పూలే విగ్రహం ఏర్పాటుపై కలెక్టర్కు వినతి

అనంతపురం: రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు జి.నాగరాజు విజ్ఞప్తి చేశారు ఈ మేరకు బుధవారం కలెక్టర్ గౌతమిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా అనంతపురం సంగమేశ్ సర్కిల్లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్కు వివరించారు అలాగే సంగమేశ్ సర్కిల్ను పూలే సర్కిల్గా నామకరణం చేయాలని విన్నవించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సుధారాణి

ప్రజాశక్తి-శింగనమల

మండల వ్యాప్తంగా కొనసాగు తున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధా రాణి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గౌతమి ఇటీవల మండల అభివృద్ధి పర్యవేక్షణ అధికా రిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణిని నియమించారు. దీంతో సుధారాణి బుధవారం గ్రామ సచి వాల యాన్ని సందర్శించి రికార్డులను పరిశీలిం చారు. అలాగే సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ బయోమెట్రిక్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆధార్ సెంటర్ను సందర్శించారు. పక్కనే నిర్మాణంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికా రులతో అభివృద్ధి పనులపై సమీక్ష, సమావేశం నిర్వ హించారు. ఆమె వెంట ఎంపిడిఒ నిర్మలకుమారి, ఎంఇఒ నరసింహ రాజు, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకట్రామి రెడ్డి, ఎఇఒ అక్కమ్మ, సిహెచ్ఓ శివప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వాలి

కరెంట్ ఆఫీస్ ముందు బైఠాయించిన రైతులు

ప్రజాశక్తి-తాడిపత్రి

విద్యుత్ సర్వీసు నంబర్లకు సొమ్ము చెల్లించిన రైతులకు వెంటనే ట్రాన్స్ఫార్మర్ ఇవ్వాలని ఎపి రైతు సంఘం నాయకుడు రాజా రామిరెడ్డి విద్యుత్ శాఖ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తాడిపత్రి విద్యుత్ శాఖ కార్యాలయం ముందు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఎగువపల్లి రైతులు గత సంవత్సరం కట్టిన సర్వీసులకు వెంటనే ట్రాన్స్ఫార్మర్ ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు 17మంది సర్వీసుకు డబ్బు చెల్లించగా సర్వీస్ నెంబర్లు ఇచ్చారని, వాటికి రైతులు ప్రతినెలా క్రమం తప్పకుండా బిల్లు కూడా చెల్లిస్తున్నారన్నారు. ప్రస్తుతం లో వోల్టేజీతో పంపు సెట్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని, కావున వెంటనే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అమర్చాలని కోరారు. అనంతరం ట్రాన్స్కో జిల్లా అధికారి సురేంద్రకు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన తక్షణం రైతులకు ట్రాన్స్ఫార్మర్లు బిగిస్తామని హామీ ఇచ్చారు.

రూరల్ సిఐగా లక్ష్మీకాంత్రెడ్డి

డిఎస్పి గంగయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఐ లక్ష్మీకాంత్రెడ్డి

తాడిపత్రి రూరల్: తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐగా లక్ష్మీకాంత్రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు పోలీస్ కంట్రోల్ రూంలో సిఐగా ఉన్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాల కట్టడికి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన డిఎస్పీ గంగయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ సిఐ గా పనిచేసిన చిన్న పెద్దయ్యను చిత్తూరు జిల్లా శ్రీసిటీకి బదిలీ చేశారు.

భూకబ్జా ఆరోపణలు అవాస్తవం : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ: అనంతపురం సమీపంలోని కురుగుంట పొలాల్లో తాము కబ్జా చేసినట్లు చేస్తున్న ప్రచారం అవాస్తవమని, భూకబ్జాలు, దౌర్జన్యాలు చేసిన చరిత్ర మా కుటుంబానికి లేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కురుగుంట పొలాల వివాదం విషయంలో అనవసరంగా నాపై, నా కుమారుడు భీమిరెడ్డిపై ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. 2018లో కురుగుంట వద్ద 1.50 ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నామన్నారు. దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధం అన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంఇఒలు

డి.హీరేహాల్ : ఎంఇఒగా సనోవర్బాషా బుధవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంఇఒ తిమ్మప్ప బదిలీపై వజ్రకరూరు మండలానికి వెళ్లారు. ఈ స్థానంలోకి రొద్దం మండల పరిధిలోని పెద్దమంతూరు హైస్కూల్ హెచ్ఎం పదోన్నతి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతన ఎంఇఒకు మండల ఎపిటిఎఫ్ నాయకులు మోహన్రెడ్డి, జాఫర్, దేవరాజునాయక్, గంజి తిప్పేస్వామి, హీరాలప్ప, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మకూరు : ఎంఇఒ-2గా బాధ్యతలు చేపట్టిన రామాంజనేయులును బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంఇఒ నరసింహారెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని సమర్థవంతంగా విధులు చేపట్టాలని కోరారు. రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గురురాజ, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు మదన్ మోహన్, మల్లేష్రెడ్డి, శ్రీనివాసులు, భాగ్యమ్మ, రాజేశ్వరి, సుజాత, గోపాల్రెడ్డి, చిదంబరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల తనిఖీ

పుట్లూరు : స్థానిక గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారిణి రమ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. అలాగే గ్రంథాలయంలో పుస్తకాల ను క్రమపద్ధతిలో పెట్టుకోవాలని గ్రంథాలయాధికారి జయరాములుకు సూచించారు. అనంతరం ఆమె పాఠకులతో మాట్లాడుతూ మీకు కావాల్సిన పుస్తకాల గురించి గ్రంథాలయ అధికారికి తెలిపి ఆ జాబి తా మా కార్యాలయానికి పంపిస్తే సదరు పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయానికి పంపిస్తామని తెలిపారు.

తాడిపత్రి : స్థానిక గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ అధికారిణి పి. రమ సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెంబర్ షిప్ పెంచాలని, గ్రంథాలయ సెస్ పూర్తిగా వసూలు చేయాలని, పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రవికుమార్ నాయుడు పాల్గొన్నారు.

In the Court of the IIIrd Addl. Junior Civil Judge: Ananthapuramu

O.S.No.675/2022

Between:
Karnataka Bank Ltd., Anantapur.
Rep.by its Branch Manager, Anantapuramu ...Plaintiff
And
SYED MASTANNI ...Defendant

NOTICE TO DEFENDANT

TO,
SYED MASTANNI, W/o Syed Liyakath, Muslim, aged 49 years, D.No.16-236, Uma Nagar, Anantapur, Anantapur District.

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడం ఏమనగా వాది మీపై దాఖలు చేసిన కేసులో మీ హాజరుకు గాను 2023వ సంవత్సరం జూన్ నెల 27వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున ఉదయం 10.30 గంIIలకు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోవలెను. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:27-06-2023.

ఎం.మురళీమోహన్
వాదితరపు న్యాయవాది, అనంతపురం, సెల్:9440781337.

మహారాజశ్రీ గుత్తి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No.98/2016 in O.S.No.224/2012

Between:
డి.నరేష్కుమార్ ...డిక్రీ హోల్డరు
యెదిరి
పి.మహమ్మద్ రఫీ ...జడ్జిమెంట్ డెటారు

జడ్జిమెంట్ డెటారుకు నోటీసు

పి.మహమ్మద్ రఫీ, S/o లేట్ పి.దస్తగిరి, వ్యాపారము, R/o డోర్నెం.19-168, హనుమేష్నగర్, గుంతకల్లు టౌను మరియు మండలము, అనంతపురము జిల్లా.

తీర్పు ఋణస్థుడైన పి.మహమ్మద్ రఫీ అనువానికి, పై చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని పొందినవాడు అయిన డి.నరేష్కుమార్ (అనువాదు) ఇ.పి. షెడ్యూలు ఆస్తి యొక్క విక్రమునకు గాను మనవి చేసుకున్నాడు. గనుక, విక్రయ ప్రకటన యొక్క షరతులను నిర్ణయించుటకుగాను 2023వ సంII జూన్ నెల 26వ తేదీన కుదర్చబడినదని ఇందువలన నీకు తెలుపడమైనది. కావున నీవు స్వతహాగా లేదా వకీలు ద్వారా హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షము నందు తీర్మానము చేయబడునని తెలుపడమైనది.

(కోర్టు వారికి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:26-06-2023.

ఎం.శ్రీనివాసులు మరియు బి.లక్ష్మీనారాయణ
న్యాయవాదులు, గుత్తి, అనంతపురం జిల్లా.

In the Court of the Ist Addl. Junior Civil Judge: Ananthapuramu

O.S.No.625/2020

Between:
1.Palthya Divya
2.Palthya Nandeeswar
Both are minors, rep.by their mother P.Janaki. ...Plaintiffs
And
Sugali Tulasi Bai and others. ...Defendants

NOTICE TO DEFENDANTS No.1&2

TO,
D1: Sugali Tulasi Bai, W/o Late P.Meete Naik, aged 65 years.
D2: Sugali Palthya Venkatesh Naik, S/o Late P.Meete Naik, 35 years.
Both are residing at D.No.3-20, VD Thanda, Atmakuru Mandal.

ఇందుమూలముగా ప్రతివాదులైన మీకు తెలియజేయడం ఏమనగా వాది దాఖలు చేసిన కేసులో మీ హాజరుకు గాను కేసును 2023 సంవత్సరం జులై నెల 31వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున ఉదయం 10.30 గంIIలకు పై కోర్టు ఎదుట హాజరై వ్యక్తిగతంగా గానీ, న్యాయవాది ద్వారా కానీ మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోవలెను. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:31-07-2023

ఎం.మురళీమోహన్
వాదితరపు న్యాయవాది, అనంతపురం, సెల్:9440781337.

GUNTAKAL MUNICIPALITY

e Procurement Short Tender Notice

S. No.	e-Tender Notification No.	Name of the work	Estimate Cost Amt.
1	27/2022/GGMP/E1/24 dated: 21-06-2023 9th call	Laying of CC Road at 15th Secretariat -1 No.	Rs.2.20 to lakhs
2	39/2022/GGMP/E1 dated: 21-06-2023 7th call	Laying of CC Drain & Roads at 27th, 30th & 34th, Secretariat -9 Nos.	Rs.1.00 to 4.30 lakhs
3	40/2022/GGMP/E1 dated: 21-06-2023 6th call	Laying of CC Road, CC Drains and culverts at 12th, 31th and 32th Secretariat -8 Nos.	Rs.1.00 to 8.30 lakhs
4	07/2023-24/GGMP/E1 dated: 21-06-2023 3rd call	Laying of CC Road, CC Drains at 6th & 13th Secretariat -4 Nos.	Rs.1.42 to 12.10 lakhs
5	03/2023-24/CMDF/E1/4 dated:14-06-2023 3rd call	Construction of Community hall at Bhagyanagar (ST Colony).	Rs.15.00 lakhs

Further details can been seen at **e-procurement market place i.e. www.tender.apeprocurement.gov.in**

Comissioner, **Guntakal Municipality**

ఎంపి రంగయ్య పరామర్శ

ఉరవకొండ: అనారోగ్యంతో బాధపడుతున్న ఉరవకొండ టౌన్ బ్యాంక్ కన్వీనర్ సి.ఓబులేసును బుధవారం ఎంపి తలారి రంగయ్య ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎంపి వెంట తిప్పయ్య, వైస్ ఎంపిపి నరసింహులు, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు మహేష్, వైసిపి నాయకులు ఉలిగప్ప, ఆంజనేయులు, చంద్రమౌళి ఉన్నారు.

పెద్దమ్మగుడికి రూ. 10వేలు వితరణ

శింగనమల: మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో పెద్దమ్మ గుడి మరమ్మతులకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 10 వేలు విరాళం అందజేశారు.ఆయన వెంట దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బండి పరుశురాం, నగరూరు పెద్దన్న, తలారి తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

ఎస్కెయు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శ్రీ కష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, రెక్టార్ ఆచార్య ఏ.మల్లికార్జున రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎంవి. లక్ష్మయ్య, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.కృష్ణకుమారి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ఆర్ సదాశివ రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రామచంద్ర, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సోమశేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎంవి.శ్రీనివాసన్, ఎన్ఎస్ఎస్ ఎస్కెయు యోగా డే-2023 కన్వీనర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చాగంటి రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా డే ఆవశ్యకత, దాని ప్రయోజనాలను విసి వివరించారు.

ఓటీపీఆర్ఐ కళాశాలలో..

మానవుని సంపూర్ణ ఆరోగ్యంకు యోగ తోడ్పాటును ఇస్తుందని జెఎన్టియు ఓటీపీఆర్ఐ డైరెక్టర్ బి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఓటీపీఆర్ఐ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా విశిష్టతను వారు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.గోపీనాథ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రభాకర్, ఎంఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కెఇ.శైలజ పాల్గొన్నారు. అనంతపురం జెఎన్టియు ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.సుజాత ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భవానీ, జాతీయ సేవ పథకం అధికారులు డాII.కె.జితేంద్ర గౌడ్, డాII.డి.విష్ణువర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో..

నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుమ్ దీన్లు సిరాజుద్దీన్, అప్పలనాయుడు, మహేష్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, ఎఒ గోపాల్, ప్రైమరీ, యోగా మాస్టర్ మల్లికార్జున, పిఇటిలు పాల్గొన్నారు

బృహస్పతి విద్యానికేతన్లో..

అనంతపురం సంగమేష్ నగర్లోని బృహస్పతి విద్యానికేతన్ పాఠశాలలో జైమాతాశ్రీ నిర్మలా దేవి సహజ ధ్యానమందిరం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో నిర్మలాదేవి సహజ ధ్యాన మందిరం జిల్లా కోఆర్డినేటర్ కష్ణమూర్తిరెడ్డి, సభ్యులు పద్మ, కిరణ్, పాఠశాల కరస్పాండెంట్ రవిశంకర్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్ద ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం.రామసుబ్బారెడ్డి, సిఇఒ ప్రతాప్రెడ్డి, ఎజిఎఒ శంకర నారాయణ యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన యోగాసనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాను, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి అని ఎంపిపి సునీత పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిద్ధరాంపురం చెరువులోని అమృత్ సరోవర్లో యోగాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులతో పాటు ఉపాధి కూలీలు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఇన్ఛార్జి ఎంపిడిఒ దామోదరమ్మ, ఎపిఒ శ్రీదేవి, ఇసి ఓం ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ పుష్ప, వైసిపి నాయకులు బుల్లె నారాయణస్వామి, స్టోర్ డీలర్ భాస్కర్, కూలీలు పాల్గొన్నారు.

ఉరవకొండ: దైనందిక జీవితంలో ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు దూరమవుతాయని ఉరవకొండ ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి ఎస్ఎండి షఫీ, ఎంపిడిఒచంద్రమౌళి, ఎంపిపి చంద్రమ్మ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్క రించుకొని బుధవారం పట్టణంలోని పోలీస్ గ్రౌండ్లో యోగా సంబరాలు నిర్వహించారు. మండల పరిధిలోని రాకెట్ల పిహెచ్సి, విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు జడ్పీ హైస్కూల్లో యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నార్పల : హాకీ శిక్షకులు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నార్పలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు, వాకర్లతో యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో పోలీసులు రాము, అమర్నాథ్, జావేద్, వాకర్లు ప్రకాష్, శేషు, శ్రీధర్, సురేష్, ఇలియాజ్, సంజీవరెడ్డి, బాబావలి, శంకర్రెడ్డి, భాస్కర్, రాంకీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

గార్లదిన్నె: యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించడమే కాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చునని మండల వైద్యాధికారిని డాక్టర్ షమీం తాజ్ తెలిపారు. మండల పరిధిలోని వైఎసఆర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు ప్రతి రోజూ సూర్య నమస్కారాలు, యోగా చేయాలని సూచించారు. అనంతరం వారి చేత యోగాసనాలు చేయిం చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ హెల్త్ సెంటర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.